క్లుప్తంగా

వెంచర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



డిచ్‌పల్లి: తమ పంటపొలాలకు వెళ్లనీయకుండా వెంచర్ చుట్టూ కంచె వేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. మండలంలోని కేశాపూర్ సమీపంలో ఏర్పాటు చేసిన వెంచర్‌కు యాజమాన్యం పంట కాలువను అక్రమించి కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేసి, గేటుకు దానికి తాళం వేస్తున్నారన్నారు. దీంతో తమ పంట పొలాలకు వెళ్లలేకపోతున్నామని రైతులు వెంచర్ ఎదుట మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. వెంచర్ దాటిన తర్వాత సుమారు 200 ఎకరాల సాగు భూములు ఉన్నాయని, పంటలకు ఎరువులు చల్లడానికి సైతం వెళ్లలేకపోతున్నామన్నారు. అధికారులు స్పందించి వెంచర్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని తమకు న్యాయం జరిగేలా చూడాలని రైతులు కోరారు.

పర్యావరణాన్ని రక్షించాలి



సిరికొండ: ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, పర్యావరణ రక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని ధర్పల్లి సీఐ భిక్షపతి పేర్కొన్నారు. మండలంలోని గడ్కోల్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం వన మహోత్సవంలో భాగంగా సీఐ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొక్కల పెంపకంతోనే మానవాళి జీవనానికి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కల పెంపకాన్ని బాధ్యతగా చేపట్టాలన్నారు. గ్రామ ప్రత్యేకాధికారి రేంజర్ ఎంవి నాయక్, ఏఎస్సై బాల్‌సింగ్, డిప్యూటీ రేంజర్ గంగారం, పంచాయతీ కార్యదర్శి ముఖ్దుం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మతతత్వ విధానాలను ఎండగట్టాలి



ఖలీల్‌వాడి: మతతత్వ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను సమస్యలపై పోరాటాల్లోకి కదిలించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. నగరంలోని సీపీఎం పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం పార్టీ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల్లో మతతత్వ భావజాలాన్ని పెంచి ప్రజా వ్యతిరేక విధానాలతో ముందుకు పోవాలని ఆలోచిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో వెనకపడుతుందన్నారు. నాయకులు రమేష్ బాబు, రమ, పెద్ది వెంకట్ రాములు, జైశంకర్‌గౌడ్, వెంకటేష్, నూర్జహాన్, గంగాధర్, నన్నేసబ్, గంగాధర్, సుజాత, రాములు, శిల్ప లింగం పాల్గొన్నారు

రాజకీయ శిక్షణ తరగతులు



ఖలీల్‌వాడి: నగరంలో వచ్చే నెల 4, 5 తేదీలలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తరగతులకు మొదటి రోజు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ, ఇతర నాయకులు హాజరవుతారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలపై, ఇతర అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు, పార్టీ శ్రేణులు తరలిరావాలని తెలిపారు. నాయకులు ఓమయ్య, రాజన్న, రంజిత్, నర్సింగ్ రావు, ఆనంద్ పాల్గొన్నారు.

27న ఏబీఏపీ సమావేశం

నిజామాబాద్‌అర్బన్: ఖమ్మంలోని మినెర్వా గ్రాండ్ హోటల్‌లో ఈనెల 27 అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ (ఏబీఏపీ) తెలంగాణా రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు, కార్యదర్శి పుల్లం రాజులు, కోశాధికారి పోతుగంటి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 28న ఆదివారం జాతీయ కార్యవర్గ సమావేశం జరుగుతుందని తెలిపారు. అలాగు ఏబీఏపీ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సమావేశాలకు ఏబీఏపీ జాతీయ అధ్యక్షుడు అయ్యప్పదాస్, జాతీయ వైస్ ప్రెసిడెంట్ విలాసాల వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్, జాతీయ కార్యదర్శి సిరిశెట్టి రాజేష్, గంగిశెట్టి రాజా, సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- హైదరాబాద్‌లో బీజేపీ శ్రేణుల నిరసన



హైదరాబాద్‌లో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న బీజేపీ ఎమ్మెల్యేలు

సుభాష్‌నగర్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు యూత్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం బీజేపీ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పాదయాత్రగా వెళ్లి గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలియజేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలు ఏడాదిలోపు ఇస్తామని నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, ఐదు డిక్లరేషన్లు, 421 హామీలతో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. డిసెంబర్ 9న రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు మాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు అనేక ఆంక్షలు విధిస్తూ కొందరికే మాఫీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసెంబ్లీలో బీజేపీ తరపున ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీలు, హామీలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.

నేటి చిత్రం..

ఊరుస్తున్న నూతన కలెక్టరేట్

నిజామాబాద్ నగరంలోని నూతన కలెక్టరేట్ ముఖద్వారం వద్ద పైకప్పు ఊరుస్తుంది. ఇరువైపులా వర్షపునీరు పైనుంచి కిందికి పారుతుంది. భవనం నిర్మాణం చేసి కొన్ని సంవత్సరాలే కావడంతో అప్పుడే వర్షానికి ఊరడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భవనం కట్టిన కొన్ని రోజులకే ఇలా కావడంపై కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారులు ముక్కున వేలేసుకున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



కలెక్టరేట్ ముఖద్వారం వద్ద ఊరుస్తున్న వర్షపునీరు

ఆషాఢంలో గోరింటాకు ప్రత్యేకం





చేతులకు గోరింటాకును చూపుతున్న మహిళలు.. మేయర్‌కు గోరింటాకు పెడుతున్న మహిళలు

నిజామాబాద్‌అర్బన్: ఆషాఢ మాసంలో మహిళలకు గోరింటాకు ఎంతో ప్రత్యేకమని మేయర్ నీతూ కిరణ్ అన్నారు. నగరంలోని వివేకానంద కాలనీలో గల రేణుకామాత సహిత మానసాదేవి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 'గోరింటాకు పెట్టుకుందాం' అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మేయర్ హాజరై, మాట్లాడారు. అనంతరం మహిళలతో కలిసి గోరింటాకు పెట్టుకున్నారు. ఆలయ చైర్మన్ గుజ్జ రాజేశ్వరి, కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

త్వరలో విచారణకు ఆదేశాలు!

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: సాక్షిలో ప్రచురితమైన విద్యుత్‌శాఖ అధికారులు విచిత్ర ధోరణి అనే కథనంపై జిల్లా, ఉన్నతాధికారులు స్పందించారు. అసలేం జరిగిందనే అనే కోణంలో విచారణ చేయడానికి త్వరలో ఆదేశాలు రానున్నట్లు ఎస్ఈ మంగళవారం రవీందర్ తెలిపారు. ఆర్మూర్ డివిజన్‌లోని గుగ్లత్ మదన్‌లాల్ అనే (సబ్‌స్టేషన్ ఆపరేటర్)ఆర్టిజన్ గతంలో ఫేక్ సర్టిఫికేట్‌తో ఉద్యోగంలో చేరాడు. ఈ విషయం తెలిసిన డీఈ పోలీస్‌స్టేషన్‌లో మదన్‌లాల్‌పై ఎఫ్ఐఆర్ బుక్ చేయాల్సి ఉంటుంది. కానీ 9నెలలు కాలయాపన చేయడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈవిషయంలో ఉద్యోగుల పాత్ర, అధికారుల పాత్ర ఎంత ఉందో తెలియాల్సి ఉంది. క్షుణ్ణంగా పరిశీలన చేస్తేనే అసలు నిజనిజాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

సమగ్ర విచారణ చేయిస్తాం..

ఆర్మూర్ డివిజన్‌లో జరిగిన ఘటనకు సంబంధించి గత ఏడాది ఏప్రిల్‌లో ఆర్టిజన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి ఉండేది. డీఈ ఎందుకు ఎఫ్ఐఆర్ చేయలేదో తెలియదు. డీఈ ఇచ్చిన ఆధారంగానే జేఏవో, ఎల్‌డీసీకి రికవరీ కోసం లేఖలు పంపించాం. దీనిపై ఎవరి ప్రమేయం ఎంతవరకు ఉందో తెలియడానికి ఉన్నతాధికారుల అనుమతితో సమగ్రంగా విచారణ చేయిస్తాం. నిజనిజాలు ఆధారంగా చర్యలు తీసుకుంటాం.

–రవీందర్, విద్యుత్‌శాఖ ఎస్ఈ

ఆధ్యాత్మికం..

భక్తిశ్రద్ధలతో శీత్లా పండుగ



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ చాంద్‌మియా బాగ్ తండాలో మంగళవారం గిరిజనులు సీత్లా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాతి భవానీ అమ్మవారికి గుడాలను నైవేద్యంగా సమర్పించారు. డప్పు చప్పుళ్లతో సాంప్రదాయ వేషాధారణలో గిరిజనులు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ కిషన్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, తండా పెద్దలు రవీందర్‌నాయక్, మోతిసింగ్, శ్రీదాస్,రెడ్డి, మహేష్, సురేష్, శంకర్, జీవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

26న జీజీహెచ్‌లో చిన్నపిల్లల గుండె వ్యాధి నిర్ధారణ శిబిరం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఈనెల 26న(శుక్రవారం) అపోలో ఆస్పత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చిన్నపిల్లల ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ, చికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యుడు అభిషేక్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భవనంలోని 4వ అంతస్తు రూంనెంబర్ 435 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివరాలకు 9392695890ను సంప్రదించాలన్నారు. ఆసక్తిగల వారు కొత్త రేషన్‌కార్డు, ఆహారభద్రతకార్డు, ఆధార్‌కార్డు, పిల్లలు, తల్లిదండ్రులది, పిల్లల జనన ధృవీకరణపత్రం, ఆదాయ ధృవీకరణపత్రం, మునుపటి ఆరోగ్య రికార్డులు తీసుకొని రావాలన్నారు.

నేడు నగరంలో కరెంట్ కోత

నిజామాబాద్‌నాగారం: నగరంలోని దుబ్బ 33/11 విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు ఏడీఈ-2 తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంజీవయ్య కాలనీ, దుబ్బ ఏరియా, అంబేడ్కర్ కాలనీ శివాజీ చౌక్ ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

రెగ్యులర్ వీసీలను నియమించాలి



తెయూ మెయిన్ గేట్ వద్ద ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వెంటనే రెగ్యులర్ వైస్ ఛాన్సలర్‌లను నియమించాలని, వర్సిటీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి మెయిన్ గేట్ వరకు ర్యాలీగా తరలి వచ్చి ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కొద్ది సేపు మెయిన్ గేట్‌వద్ద ధర్నా చేసిన తర్వాత అక్కడి నుంచి వెళ్లి వర్సిటీ పరిపాలనా భవనాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బి.శివ మాట్లాడుతూ.. తెయూలో చిన్నచిన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. సమస్యలపై రిజిస్ట్రార్‌ను కలిస్తే వీసీ పేరు చెప్పి దాటవేస్తున్నారన్నారు. ధర్నా చేస్తున్న విద్యార్థుల వద్దకు రిజిస్ట్రార్ యాదగిరి వచ్చి మాట్లాడారు. వీసీతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి అమృత్‌చారి, ఉపాధ్యక్షులు అనిల్, రాకేశ్, నాయకులు నవీన్, హరినాథ్, సమీర్, హరికృష్ణ, మోహన్, అక్షయ్, లెనిన్, యూనిస్, వినోద్, సంతోష్, నితిన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని 19వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు మంగళవారం మేయర్ నీతూకిరణ్ భూమిపూజ చేశారు. కంఠేశ్వర్ రోకడ హనుమాన్ ఆలయం వద్ద రూ. 3లక్షల నిధులతో నిర్మించే సీసీ డ్రెయినేజీ పనులను మేయర్ ప్రారంభించారు. కార్పొరేటర్ మీసాల సవిత శ్రీనివాస్, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో మంగళవారం సీపీఐఎంఎల్ మాస్ లైన్, ప్రజా పంథా పార్టీ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దివంగత పార్టీ నాయకుడు రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు బట్టు కిషన్, గంగాధర్, సాయిలు, రాజన్న, అనిల్‌కుమార్, తుర్పటి శ్రీనివాస్, నజీవర్, చిన్నయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లిలో నివాసముండే నిరుపేదైన అవుసుల నాగరాజుకు మంగళవారం శ్రీలక్ష్మీచేయూత సమితి సభ్యులు రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. సమితి అధ్యక్షుడు వంగల రమణాచారి, అలువాల లక్ష్మణ్, తాటి శ్యాం కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

మోపాల్: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంపీడీఓ లింగం నాయక్ అన్నారు. మోపాల్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బదిలీపై వెళ్లిన ఎంపీవో ఇక్బాల్‌కు వీడ్కోలు, బదిలీపై వచ్చిన ఎంపీవో కిరణ్‌కుమార్‌కు



స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఇరువురిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీఓ కిరణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్, పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మల్లేష్, హనుమ రాజు, వెంకటరమణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలంలో..



జక్రాన్‌పల్లి: మండలంలోని చాంద్‌మియాబాగ్ తండా కార్యదర్శి శ్రీనివాస్ బదిలీపై ఆర్మూర్ మండలం దేగాంకు వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను మంగళవారం స్థానిక నాయకులు సన్మానించారు. మాజీ సర్పంచ్ బాదవత్ కిషన్‌నాయక్, కారోబార్ దేవిసింగ్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

సుభాష్‌నగర్: నగర శివారులోని బోర్గాం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వ



హించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. నాయకులు వెంకటేశ్వర్‌గౌడ్, సాయిలు, శ్రీరాం, రవీందర్‌నాయక్, రవీందర్, హెచ్ఎం శంకర్ పాల్గొన్నారు.

మున్సిపల్‌లో బదిలీలు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బదిలీల జాతర కొనసాగుతోంది. ఇప్పటికే శానిటేషన్ విభాగంలో ఇన్‌చార్జి ఎంహెచ్‌వో సాజిత్‌అలీ బదిలీపై ఆదిలాబాద్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా మంగళవారం టౌన్ ప్లానింగ్‌లో టీపీవో కరుణాకర్ వనపర్తికి, టీపీఎస్ ప్రవీణ్ ఆర్మూర్‌కు, మరో టీపీఎస్ వెంకటేష్ బోధన్‌కు బదిలీ అయ్యారు. అలాగే రెవెన్యూ విభాగంలో ఏడుగురు ఆర్ఐలు బదిలీ అయ్యారు. నేడో, రేపో ఇంజనీరింగ్‌సెక్షన్‌లోనూ బదిలీలు జరగనున్నాయి.

స్వాతంత్ర్య సమరయోధుల జయంతి

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	70,860	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	64,950		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	32	50	గాజరుగడ్డ	25	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	25	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	60	90	గోబిగడ్డ	30	50
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	30	30	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	35	50
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కల్కి-2898 2డీ(తెలుగు) - 1.00. 7.25
స్క్రీన్-2	భారతీయుడు-2(తెలుగు) -10.20 కల్కి-2898 2డీ(తెలుగు) -4.10. 10.40 - డార్లింగ్(తెలుగు)-1.15
స్క్రీన్-3	కల్కి-2898 2డీ(తెలుగు) -10.20 భారతీయుడు-2(తెలుగు)-1.45.10.45 డార్లింగ్(తెలుగు)-7.50

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)- 11.00.6.30 కల్కి-2898 ఏడీ(హిందీ)-2.45 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	బాడ్‌న్యూస్(హిందీ)-10.45. 1.50.7.25.10.30 కిల్(హిందీ)- 4.55
స్క్రీన్-3	ట్విస్టర్స్(ఇంగ్లీష్)-10.15 డార్లింగ్(తెలుగు)-1.05.7.00.10.20 జెస్ట్ ఏ మినిట్(తెలుగు)- 4.25
స్క్రీన్ -4	డార్లింగ్(తెలుగు)-10.40 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-2.00 7.30 ది బర్త్‌డే బాయ్(తెలుగు)-4.50 పేక మేడలు(తెలుగు)-10.20
దేవి	భారతీయుడు-2 (తెలుగు)
నటరాజ్	క్రైమ్ రీల్ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)

మొక్కలను నాటి, సంరక్షించాలి



మొక్క నాటుతున్న మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్‌నాగారం: ప్రతిఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. నగరంలోని దుబ్బ అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంగళవారం వనమహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలు నాటి, నీళ్లు పోశారు. అనంతరం హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా వైద్యాధికారులు, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంకాపూర్ సందర్శన

పెర్కిట్: ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని ట్రెయినీ అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్ కుమార్ మంగళవారం సందర్శించారు. జీపీలో అధికారులతో సమావేశమై వస్తున్న ఆదాయ ఖర్చుల నిర్వహణపై చర్చించారు. అలాగే గ్రామ ప్రజల వృత్తులు, జీవన ప్రమాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. ఆయన వెంట ఎంపీడీవో సాయిరాం, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో సురేష్, కార్యదర్శి హారిక తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ధర్పల్లి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ తుకారాం రాథోడ్ సూచించారు. ధర్పల్లి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మాత శిశు సంరక్షణ గురించి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో హైపర్ టెన్షన్, డయాబెటిస్ రోగులను గుర్తించే కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. మండల వైద్యాధికారి సుశాంత్, సిబ్బంది రమేశ్, అరుణ, నారాయణ, నిర్మల, పద్మా, వాజిద్, సంతోష్ ఉన్నారు.